
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 221 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.08.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# బుల్లెట్ వద్దు..బ్యాలెట్ ముద్దు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:మావోయిస్టులు అజ్ఞాతం వీడి, జనజీవనస్రవంతిలో కలిసి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మావోయిస్టులకు పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై హింసకు ఎలాంటి తావులేదని చెప్పారు. హింసాత్మక చర్యల ద్వారా ఏమీ సాధించలేమన్నారు. బుల్లెట్ ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారానే సమస్యలకు పరిష్కారముందని స్పష్టం చేశారు. శాంతియుత మార్గమే మన విధానమని తెలిపారు. ఇప్పటికైనా అజ్ఞాతంలో ఉన్న ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితో సహా మిగతా మావోయిస్టులందరూ జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, గ్రేహౌండ్స్ ఏడీజీ అనిల్‌కుమార్, ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్‌తోపాటు పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో 130 మంది మావోయిస్టులు, తమ ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఈ సందర్భంగా మావోయిస్టులు సరెండర్ చేసిన 123 ఆయుధాలను సీఎం పరిశీలించారు. ఒక్కొక్కరికి రూ. 25వేల చొప్పున చెక్కులు అందజేశారు. అనంతరం లొంగిపోయిన మావోయిస్టులనుద్దేశించి మాట్లాడుతూ భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయేలా పోలీసులు కృషి చేశారని అభినందించారు. లొంగిపోయిన మావోయిస్టులు మంచి జీవితం గడిపేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసురావాలని సూచించారు. మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలను తన ముందు ఉంచిందన్నారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారనీ, దానికి ప్రభుత్వపరంగా ఏం చేయాలో అన్నీ చేస్తామన్నారు. మావోయిస్టు నేతల డిమాండ్లను కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చర్చించినట్టు ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. లొంగిపోయిన వారి మెరుగైన జీవితానికి హామీ ఇవ్వాలని అమిత్ షా సూచించారు. ఆయనతో చర్చల తర్వాత మావోయిస్టు నేతలతో మళ్లీ చర్చించామన్నారు. ఆ ఫలితంగానే ఒకేసారి 130 మంది మావోయిస్టులు లొంగిపోయారని గుర్తు చేశారు. అహింసా పద్ధతిలోనే బ్రిటీషర్లపై పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్న చరిత్ర మనకు ఉందన్నారు. హింస, ఆయుధాలతో పోరాటం ఒక్కటే సమస్యలకు పరిష్కారం కాదన్నారు. అణ్వాయుధాలు ఉన్న దేశాలు కూడా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాయని గుర్తు చేశారు. ఒకేసారి ఇంతమంది మావోయిస్టులు ఏ రాష్ట్రంలోనూ లొంగిపోలేదన్నారు.

కేసుల తీవ్రతను బట్టి ఎత్తివేస్తాం

మావోయిస్టులపై నమోదై...రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కేసులను ఎత్తివేసే అవకాశాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. తీవ్రమైన నేరాలు ఉంటే ప్రభుత్వాలు ఎత్తివేసినా.. కోర్టులు ఊరుకోబోవన్నారు. వ్యక్తులు, వారిపై ఉన్న నేరాల తీవ్రతను బట్టి పరిశీలిస్తామని చెప్పారు. లొంగిపోయిన వాళ్లు రాజకీయాల్లోకి వస్తామంటే తాము స్వాగతిస్తామన్నారు. కొందరు ఇప్పటికే రాజకీయాల్లోకి వచ్చి.. ప్రజాప్రతినిధులు అయ్యారని గుర్తు చేశారు. సీతక్క లాంటి నాయకులు రాష్ట్ర మంత్రి కూడా అయ్యారని తెలిపారు. సెంట్రల్, స్టేట్ కమిటీలో ఉన్నవాళ్లు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని సూచించారు. అందరూ కలిసి వస్తే, తెలంగాణను పునర్నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. గూడేలు, తండాల్లో ఉన్న



వారి మెరుగైన జీవితానికి కృషి చేస్తామన్నారు. ఆదివాసీ, గిరిజనుల ఆర్థిక స్థోమత పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్‌లోకి వచ్చే వాళ్లు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్‌లో కలవాలని సూచించారు.

సాయం చేస్తాం-సీఎం

స్వగ్రామాల్లో ఇల్లు కట్టుకునే మావోయిస్టులకు సర్కారు సాయం చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి మావోయిస్టులకు హామీ ఇచ్చారు. మెరుగైన పరిహారం, ఆరోగ్యకార్డులు కల్పించడంతోపాటు నిమ్స్‌లో ఉచిత చికిత్స అందిస్తామన్నారు. ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి సాయం చేస్తామన్నారు. మూడెకరాల వ్యవసాయ భూమి ఇచ్చే అంశంపై సమీక్షిస్తామన్నారు. రివార్డు సొమ్మును పెంచే అంశంపై చర్చించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీ నిర్ణయంమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఇప్పటి వరకు 721 మంది మావోయిస్టులు లొంగిపోయి 250 ఆయుధాలను సరెండర్ చేశారని తెలిపారు. డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు లొంగిపోవడంలో ఎస్ఐబీ, ఇంటెలిజెన్స్ వర్గాలు త్రికరణశుద్ధితో పని చేశాయని అభినందించారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు వారు స్పందించారని తెలిపారు. వారి క్షేమం, భద్రత, ఆరోగ్య విషయాలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు సొంతూర్లకు పోతామంటే పంపిస్తామన్నారు.

సీఎంకు మీడియా ప్రశ్నలు

-మావోయిస్టులపై నిషేధం ఎత్తేస్తారా?

సీఎం -- ప్రస్తుతం వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ సమయంలో నిషేధం ఎత్తివేయాలనే చర్చకు తావు లేదు.

-తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు లొంగిపోతున్నారు?

-రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధత, విశ్వాసం వంటి కారణాలతోనే మావోయిస్టులు ఇక్కడ లొంగిపోతున్నారు. అంత మాత్రానా ఇతర రాష్ట్రాల్లో లొంగిపోవడం లేదనేది కాదు. వేరే రాష్ట్రాల్లోనూ లొంగిపోతున్నారు.

-గాదె ఇన్నయ్య, వరవరరావుపై కేసులు ఎత్తివేస్తారా? అన్న ప్రశ్నకు సీఎం సానుకూలంగా స్పందించారు.

-మావోయిస్టుల రాజకీయ ప్రవేశానికి అవకాశం ఉందా?

-వ్యక్తిగత స్వేచ్ఛ వారికి ఉంది. ఎలాంటి నిర్ణయమైనా తీసుకోవచ్చు. చట్ట పరిధి లో పని చేయవచ్చు. ఏ పార్టీలోనైనా చేరవచ్చు. కాంగ్రెస్‌లో చేరాలనుకుంటే, గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలవొచ్చు.

-మావోయిస్టులు లొంగిపోయేందుకు మార్చి 31 గడువు అని కేంద్రం ప్రకటించింది కదా? దాన్ని పొడిగించమని కేంద్రాన్ని కోరతారా?

-ఆ విషయం మా పరిధిలో లేదు. కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి.-మావోయిస్టుల మూలంగా చనిపోయిన కుటుంబాలకు భరోసా ఇస్తారా?-ఆ సమయంలో నిబంధనల ప్రకారం పరిహారం ఇచ్చారు. స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది చనిపోయారు. 1993 సరెండర్ పాలసీ ప్రకారం పరిహారం ఇస్తున్నాం. దాన్ని పెంచే అంశాన్ని పరిశీలిస్తాం.

# చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

చందానగర్ :అమృత్ తెలంగాణ: చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, మహిళలు ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పురుషాధిక్యత ఉందని, రాజకీయాల్లో ఇది మరింత ఎక్కువగా ఉందని అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన సోషల్ వర్కర్స్, ఆర్టిస్టులు, జర్నలి స్టులు, శానిటేషన్ వర్కర్లు, ప్రజా ప్రతినిధులు సుమారు 40 మందికి ఈ సందర్భంగా పురస్కా రాలు అందజేశారు. వివిధ జిల్లాలకు చెందిన, వివిధ రంగాలలో ఉత్తమంగా రాణిస్తున్న మహిళ లను ఎంతో కష్టపడి ఎంపిక చేసిన నవతారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. చందానగర్ విద్యా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ఒక రంగంలో పురుషుడు విజయం సాధించడానికి 100 శాతం కష్టపడితే, అదే రంగంలో మహిళ రాణించాలంటే 200 శాతం శ్రమించాల్సిన పరిస్థితి ఉందన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు నిలదొక్కుకోవాలంటే రెట్టింపు ప్రయత్నం చేయక తప్పదని అన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు.

రైతు పోరుబాట కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హాజరైన ప్రజలు కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రైతులను అన్నీ విధాల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలోనిర్వహించినరైతు పోరు బాట కార్యక్రమంలో అన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి, వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్ లో సైతం రైతులకు ఇచ్చిన అనేక హామీలు ఈ ప్రభుత్వం అమలుచేయడం లేదని అన్నారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని, రూ. 2 లక్షల రుణమాఫీ ప్రతీ రైతుకు చేయాలని, ప్రధాన మంత్రి ఫసల్ భీమాయోజన ఇన్సూరెన్స్ పథకాన్ని రాష్ట్రంలో అమలుచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రైతు పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలోని రైతులను నుండి దరఖాస్తులు సేకరించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. రైతుల ఖాతాలో వేయాల్సిన 9 వేల కోట్లను కాంట్రాక్టర్ల కు చెల్లించి వారి ద్వారా వచ్చే కమీషన్లు రాహుల్ గాంధీకి ముట్టచెప్పేందుకే రైతులకు రైతు భరోసా వేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన బి ప్రగతి నివేదిక కార్యక్రమాలకు గ్రామాల్లో ప్రజల్లోకి వెళ్ళే దమ్ము కాంగ్రెస్ ఎమ్మెల్యే లకు లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు.. ప్రజా పాలన ద్వారా గతంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిలో ఎన్ని నెరవేర్చారు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పార్లమెంట్‌సభ్యులుగోడం నగేష్ , ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గారు, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య జిల్లా, మండల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ప్రభుత్వ భూముల రక్షణకు ప్రత్యేక బృందాలు

## అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి సమీక్ష

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సుదీర్ఘంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, రహదారులు-భవనాల (=ఒదీ) శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, కల్వర్టులు, వంతెనల పనుల్లో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ అనుమతులతో ముడిపడి ఉన్న పనుల కోసం వెంటనే 'పరివేశ్' పోర్టల్‌లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఖానాపూర్ పట్టణ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమగ్రంగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్కారు భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. అటవీ క్లియరెన్స్ విషయంలో అధికారులు వేగంగా స్పందించాలని, అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా తాను చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పక్కన శాసనసభ్యులు బొజ్జు పటేల్

పనుల పురోగతిలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



విద్యార్థినులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయి అని, విద్యార్థులంతా ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సరస్వతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'లక్ష్యం' కరదీపికను ఆవిష్కరించడంతో పాటు, 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ట్రిపుల్ ఐటీ సీట్లను కూడా దక్కించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పదవ తరగతి ఫలితాలే పునాది అని, విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే తోటి స్నేహితులు లేదా ఉపాధ్యాయుల ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని, పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి ఉంటే 'టెలీ మానస్' హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. పరీక్షల మధ్య గ్యాప్ ఉన్న సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండి సందేహాలను తీర్చాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అవసరమైతే ఇతర పాఠశాలల సబ్జెక్టు నిపుణులను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇంచార్జి డిఈఓ రాజేశ్వర్, డిసిఈబి సెక్రటరీ గజేందర్, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అమృత తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా ఉద్యోగాలకు రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి వివిధ రకాల క్రీడలను పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ విభాగాల నుంచి మహిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్టేడియం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేస్తామని వివరించారు. అనంతరం సీఎం కప్ పోటీలలో గెలుపొందిన విజేతలను కలెక్టర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మెడల్స్ తో సత్కరించారు. ఈ పోటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మహిళా ఉద్యోగులతో కలిసి వివిధ క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.వై.ఎస్.ఓ. శ్రీనివాస్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి పిలుపు:జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశానికి హాజరైన సర్పంచులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా సర్పంచ్ లకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక డీపీఆర్సి సమావేశ మందిరంలో నిర్వహించిన బోథ్, సోనాల, భీంపూర్, మావల మండలాల సర్పంచుల నాలుగో విడత శిక్షణా ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రజల ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎదురయ్యే త్రాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సర్పంచులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీందర్ రావు, బోథ్ ఎంపీడీఓ రమేష్, మాస్టర్ ట్రైనర్లు మహేష్, నాలుగు మండలాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జ్ పనులను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ పక్కన శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: రైల్వే బ్రిడ్జ్ నిర్మాణల పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక ఓవర్, అండర్ రైల్వే బ్రిడ్ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులకు స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిడ్జ్ నిర్మాణంలో ఇప్పటివరకు జరిగిన పనులను వివరాలపై సమీక్షించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. శాఖల మధ్య ఎటువంటి సమన్వయ లోపం లేకుండా పనులు సాగాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

ఆదిలాబాదు శాసన సభ్యులు మాట్లాడుతూ.. బ్రిడ్జ్ పనులు ఆలస్యం కావడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,

ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచాలని కోరారు. పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చూస్తామని వివరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, ల్యాండ్ సర్వే ఎడి ప్రభాకర్, మున్సిపల్, రైల్వే, రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇంజనీరింగ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కుమారుడి పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో కలిసి హాజరై ఆశీర్వదించిన తెలంగాణకిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు**

# మాజీ ఎమ్మెల్యే దామన్న సేవలు చిరస్మరణీయం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు



మెట్ పల్లి : అమృత్ తెలంగాణ మార్చి 07: మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి (దాము) ప్రజాక్షేత్రంలో అందించిన సేవలు చిరస్మరణీయమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు పేర్కొన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్ పల్లి ఎమ్మెల్యేగా దాము ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేండ్ల రాజన్న, గడ్డం శివారెడ్డి, గడ్డం రాజారెడ్డి, కొండ్లేపు శ్రీనివాస్, వేముల రవి, తోకల సత్యనారాయణ, అశోక్, న్యాయవాది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చనాక– కొరట భూ సేకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వే పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా బోరజ్, భీంపూర్, తాంసి మండలాల్లోని భూసేకరణ పురోగతిపై క్షేత్రస్థాయిలో సర్వేయర్లు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూమి కోల్పోతున్న రైతులకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్‌డిఓ స్రవంతి, ఏడీ ప్రభాకర్, ఎస్ఎల్ఆర్, బోరజ్, భీంపూర్, తాంసి తహాశీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' పరిశీలన...

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల పరిధిలోని కుస్లి గ్రామంలో శనివారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ నార్వాడి ప్రవీణ్, ఉప సర్పంచ్ రాజు తదితరులు సందర్శించారు.

?పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం తీరును వారు అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అదిలాబాద్ నియోజకవర్గ పనిచేస్తా కంది శ్రీనివాస్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కంది శ్రీనివాస్




గెలుపొందిన కౌన్సిల్ అభ్యర్థులను సన్మానిస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తనను నమ్ముకున్న నాయకులు కార్యకర్తలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఇటీవలి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజేతలైన కౌన్సిలర్లు, సర్పంచుల ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అందరినీ పేరు పేరునా పలకరిస్తూ వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎన్నికల్లో టికెట్ దగ్గరనుండి గెలుపు వరకు జరిగిన విషయాలను పంచుకున్నారు. అందరినీ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేసారు. డబ్బు ఒక్కటే ప్రధానం కాదని అన్ని విషయాలలో ధనం సమస్యలను పరిష్కరించలేదన్నారు. తాను డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదని ఆదిలాబాద్ ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని స్పష్టం చేసారు. బేల మండల కేంద్రంలో తన స్వంత స్థలంలో పార్టీ ఆఫీస్ నిర్మిస్తున్నట్టు చెప్పారు. మున్సిపల్ వార్డుల్లో , గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎంతో నమ్మకంగా మీ అందరికి ఓటు వేసి గెలిపించారని అందరికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ,కౌన్సిలర్లు వార్డుల అభివృద్ధికి , సర్పంచ్ ఉప సర్పంచ్లు గ్రామాల ప్రగతికి బాటలు వేయాలన్నారు. అన్ని వేళలా తాను అండగా ఉంటానన్నారు. ఏఅవసరమొచ్చినాకంది శ్రీనన్న ఉన్నాడన్న విషయం గుర్తుంచు కోవాలన్నారు.

అందరం కలసి అభివృద్ధికి పాటుపడదామని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, కౌన్సిలర్లు , మంచాల సరిత ,బూర్ల నర్మద,తుమ్మల అన్నపూర్ణ, ఇజ్జగిరి సంజయ్,సయ్యద్ జీషాన్ అలీ, గజ్జల విజయ,షేక్ హీనాసబీన్, రుహీనా ఫాతిమా,మహబూబ్ , నగ్మా సిద్ధిఖీ,మిటాపూరేశాలిని,సాయిచరణ్ గౌడ్,స్వాతి కాంబ్లే సర్పంచులు నియోజకవర్గం లోని పలు గ్రామాల సర్పంచులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సాకేరా గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ సోనాల మండలంలోని సాకేరా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని నాయకులను కోరగా, ఎల్లప్పుడూ సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు ఆయన వెంట నాయకులు ఉన్నారు



# ముఖ్యమంత్రి చదువు అడిగిన ఎంపీ. ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారు చెప్పు?






జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి:07 జగిత్యాల లో ప్రెస్ మీట్ పెట్టిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంపి అరవింద్ గురించి మాట్లాడుతూ ట్యాక్స్ లేదు కాబట్టి ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు ఒప్పుకోరు అన్నారు. ఎంపీ అనుచరులకు పదవి కోసమే,తప్పుడు సమాచారం తో నాపై ఎంపీ వ్యక్తి గతంగా విమర్శలు చేస్తున్నారు

ఎంపీ అరవింద్ మాటలు వారి విజ్ఞత కి వదిలేస్తున్న.. అన్నారు

జగిత్యాల అభివృద్ధి నా ప్రధాన ఎజెండా అని కేంద్రీయ విద్యాలయం స్థలం విషయం లో నేను చేసిన ప్రతి పనికి పూర్తి ఆధారాలు ఉన్నాయి.ప్రజలకు తెలుసు అన్నారు,

జాతీయ రహదారిలో అనంతారం బ్రిడ్జి మరియు రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయం లో నిధులు ఇంకా ఎందుకు మంజూరు చేయటం లేదు ఆర్టికల్275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని కలిసి కోరినా మంజూరు చేయలేదు.

జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ చిన్న చూపూ చూస్తున్నారు.అందువల్లనే నవోదయ పాఠశాలను కోరుట్లకు కేటాయించారు.అన్నారు.

కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది.జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు

ఎంపీ అరవింద్ కేంద్రీయ విద్యాలయం విషయం లో ఎమ్మెల్యే సంజయ్ కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు.

నన్ను పనిగట్టుకొని బద్నాం చేయాలనీ,ఈర్ష్య తో కూడిన మాటలు మాట్లాడటం,నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు...

జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారు ఆది వారికి వారి అనుచరులకు నచ్చక కావాలని నాపై పచ్చి అబద్ధాలు మాట్లాడడాన్నీ పూర్తిగా ఖండిస్తున్నా అన్నారు.

జగిత్యాల అభివృద్ధి పనులతో నేను సమాధానం చెప్తా ఎప్పుడూ ప్రెస్ మీట్ లు పెట్టీ విమర్శించడం నా నైజం కాదు.ట్యాక్స్ లేని మాటలు ఎవరు ఏదైనా మాట్లాడవచ్చు.

జగిత్యాల పట్టణం అభివృద్ధి నా ప్రధాన ఎజెండా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి

గత ఏడాది నవంబర్ 2025 లో కేంద్రీయ విద్యాలయం స్థలం కోసం లేఖ రాయడం జరిగింది.మంత్రి ఎండార్స్ చేసిన పత్రాలు సైతం వాట్సాప్ కూడా చేస్తా,

ఎలాంటి ఫోర్జరీ లేదు అవసరమైతే ఫోరెన్సిక్ ల్యాబ్ కు కు పంపవచ్చు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కేంద్రీయ విద్యాలయం మినీ స్టేడియం కు స్థలం ఇవ్వాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రికి సైతం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.కొన్ని సార్లు పనుల్లో జాప్యం జరుగుతుంది అంత మాత్రాన వ్యక్తి కేంద్రం గా విమర్శ చేయడం తగదు.

ఎంపీ మాటలు వారి విజ్ఞత కి వదిలేస్తున్న..కేంద్రీయ విద్యాలయం విషయం లో నేను చేసిన ప్రతి పని పూర్తి ఆధారాలతో ఉన్నాయి.సోషల్ మీడియా యుగం లో ఏది దాచాలన్నా ఏదీ దాగదు అన్నారు.చల్గల్ వాళంతరి లో దాదాపు ఇంకా 80 ఎకరాలు భూమి ఉంది.ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి టెండర్ ప్రక్రియ పూర్తి అయింది కాంట్రాక్టర్ కూడా రెడీ గా ఉన్నాడు. కేంద్రీయ విద్యాలయం టెండర్, కాంట్రాక్ట్ గురించి తనకు సమాచారం లేదు ఎవరో తెలియదు. సిద్ధంగా ఉన్న ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి స్థలం విషయం లో కొంత ఆలస్యం తో విద్య సంస్థల ఏర్పాటు కోసం విద్యార్థుల విద్య కోసం నిరంతరం పని చేస్తున్నా కేంద్రీయ విద్యాలయం నుండి కలెక్టర్ దృష్టికి స్థలం విషయం రాగా ఆర్ డి వో చల్గల్ వాలాంతరి స్థలం మ్యాప్ తో సహా సర్వే చేసి 5 ఎకరాలు పంపడం జరిగింది.

మంత్రులను ముఖ్యమంత్రిని స్థలం విషయం లో పలుమార్లు కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొంత ఆలస్యం అవడం సహజం.

ఆర్టికల్275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని గతం లో కోరగా ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదు.

జగదల్ పూర్ నిజామాబాద్

జాతీయ రహదారి అనంతారం బ్రిడ్జి మరియు రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయం లో నిధులు మంజూరు చేయాలని ఎంపీని కోరగా నిధుల మంజూరుకు

జాప్యం ఎందుకు చేస్తున్నారు.

కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అంతేకాని విమర్శ లు చేయటం సరికాదు జగిత్యాల నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు మీ వంతుగా కేంద్రం నుండి నిధులు మంజూరు కోసం ఎంపీ కృషి చేయాలి అన్నారు.కేంద్రీయ విద్యాలయం విషయం లో రాజకీయాలు చేయడం బాధాకరం

అన్ని వర్గాల వారు కలిసి నన్ను గెలిపించారు సేవా కోసమే ప్రజలలోకి వచ్చా

వ్యక్తి గత దూషణలు రాజకీయాలకు మంచిది కాదు...

మాజీ మున్సిపల్ చైర్మన్ బొగ శ్రావణి బి అర్ ఎస్ ఛైర్మెన్ గా ఉండి 6 నెలలు ఎంపీతో చర్చలు జరిపి బీజేపీ లో చేరారు అని ఎంపీ అన్నారు. ప్లాన్ ప్రకారం నాపై వ్యక్తిగత దూషణలు మాజీ ఛైర్మెన్ చేశారు అని నేడు తెలిసింది.

వారి అనుచరుల కోసమే,తప్పుడు సమాచారం తో నాపై ఎంపీ విమర్శలు చేస్తున్నారు.

జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ చిన్న చూపు చూస్తున్నారు.అందువల్లనే నవోదయ ను కోరుట్ల కు కేటాయించారా..? అని ప్రశ్నించారు.

చల్గల్ స్థలం జాప్యం కావడం తో ప్రజలకు విద్యార్థులకు రైతులకు ఉపయోగం గా ఉన్న అంతర్గం అంబారీ పెట్ ,నూకపల్లి,తదితర స్థలాన్ని నేను సూచించడం జరిగింది.

గ్రూప్ రాజకీయాలను నేను ప్రోత్సహించను అన్ని పార్టీల నాయకులు,సొంత పార్టీ గ్రూప్ నాయకులు సైతం ప్రజల ఆమోదం ఉన్న వారినే టార్గెట్ చేస్తారు..

ముఖ్యమంత్రికి చదువు లేదని ఏమి తెలియదని విమర్శించిన ఎంపీ ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారు చెప్పాలి ,మోడినీ చాయ్ వాలా అని పిలిస్తే కానీ అలా పిలుస్తామా మేము హుందాగా ఉంటాం అని ఎంపీని ప్రశ్నించారు ఎమ్మెల్యే ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని అనంతరం మన ప్రాంత అభివృద్ధి పై దృష్టి సారించాలని, అభివృద్ధి విషయం లో కేంద్ర నిధులు అవసమైతే ఎంపీతో కలిసి పనిచేస్తా అని,రాజకీయాల్లు ఆదర్శంగా ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగినందయ్య,మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్,TPCC NRI సెల్ చాంద్,నాయకులు గట్టు సతీష్,క్యాదసు నాగయ్య,బాలే శంకర్,తోట మల్లికార్జున్,అహమ్మద్,చందా పృథ్వీ,బద్దం జగన్ మోహన్ రెడ్డి,బోడ్ల రాజు,కొలగాని సత్యం,మ్యానపురిమహేష్, కయ్యుం, కుసరి అనిల్,కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్,సాయి కిరణ్,

ఏనుగుల రాజు,శ్రీనివాస్,

శ్రీరామ్ భిక్షపతి,రామకృష్ణ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ నివేదిక సిఫార్సులు అశాస్త్రీయం

## ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అని వ్యాఖ్యానించడం వెనక్కి తీసుకోవాలి -- TP TF




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి వృకోదర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ విద్యా విధానం 2026 పేరుతో నిన్న ముఖ్యమంత్రికి సమర్పించిన రిపోర్టులో ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ప్రవేశపెడతామని పేర్కొనడం ద్వారా విద్యార్థుల బాల్యంపై భారం పడుతుందని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ (TPTF)జిల్లా అధ్యక్షులు మోతే శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వృకొదర్ డిమాండ్ చేశారు . తెలంగాణ విద్యావిధానం 2026 రిపోర్టు లో కొన్ని అంశాలు స్వాగతించేవిగా ఉన్నప్పటికీ మరికొన్ని అంశాలు అసంబద్ధంగా కనపడుతున్నాయని వాటి సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాకమిషన్ గ్రామీణ వాస్తవ పరిస్థితితులను పరిగణలోకి తీసుకోకుండా విద్య వేత్తలు ఉపాధ్యాయ సంఘల సూచనలు పరిగణలోకి తీసుకోకుండా ఒక వైపు గ్రామీణ పాఠశాలల ను కుదిస్తూ మండలానికి ఒకటి లేదా రెండు పౌండేషన్ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తూ విద్యను కేంద్రికరణ చేయడం వాంచనీయం కాదు. విద్య కమిషన్ రిపోర్ట్ ప్రభుత్వ పాఠశాలల ను కుదిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యను ప్రోత్సాహించేల ఉన్నది పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయడం ఆహ్వానించదగ్గ విషయమైనప్పటికీ పూర్వ ప్రాథమిక విద్యను బోధించడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత ఉందనీ, ప్రత్యేక కళాశాలల ద్వారా శిక్షణ ఇచ్చి కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా పర్మినెంట్ పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు వారి సర్వీసు, సేవలను బట్టి కాకుండా ప్రతిభ ఆధారంగా ఇస్తామనడం అనేక ప్రతికూల అంశాలకు దారితీస్తాయి అన్నారు. అదేవిధంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ బోర్డులను విలీనం చేసే ప్రక్రియలో ఎదురయ్యేటటువంటి ప్రతికూల అంశాలను లోతుగా చర్చించాలన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరికాదని, ఉపాధ్యాయుల అర్హతలు, సేవలు, పే కమిషన్ సిఫార్సుల ప్రకారమే ఇతర ఉద్యోగుల తో పాటు ఉపాధ్యాయుల వేతనాలు కూడా నిర్ణయించబడతాయన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో కొన్ని గ్రామాలలోని పాఠశాలను విలీనం చేసి, ఆయా గ్రామాలలో బడులు లేకుండా చేసి,బస్సుల ద్వారా విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రస్తుతం నిర్వహించబడుతున్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి అన్నారు. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తూ, సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి పర్యవేక్షణ విధానాన్ని మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలను కూడా మూసివేయాలన్నారు. విద్యకు బడ్జెట్ కేటాయింపుల పెంపు, మధ్యాహ్న భోజనం ధరల పెంపు మరియు సత్వర చెల్లింపులు, యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి, ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ, నిధుల కేటాయింపు, కళాశాల్లో విద్యార్థి ఎన్నికలు, ప్రైవేటు రంగంలో ఫీజులను నియంత్రణ వంటి అనేక స్వాగతించాల్సిన అంశాలు ఉన్నాయని వాటిని అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. -- ఎం.శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు. -- బి . వృకొదర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# పరామర్శించిన నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు. డాక్టర్ రఘు

మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 07: మెట్ పల్లి బీజేపీ నాయకులు డాక్టర్ రఘు నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి మండల కేంద్రానికి చెందిన కైరి శంకర్ గౌడ్ సతీమణి ఇటీవల స్వర్గస్తులు కాగా శనివారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# మొగిలిపేటలో మహిళా గ్రామ సభా





మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 7 ప్రజాపాలన ప్రగతి పాలన లో భాగంగా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో మహిళా గ్రామ సభ నిర్వహించారు ఈసందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి గడ్డం సౌజన్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ముందుగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు విద్య, వైద్యం, రాజకీయ ,ఆర్థిక సామాజిక రంగాలతో పాటు ఉద్యోగ ,వ్యాపారాల్లో తమ కాళ్లపై తాము నిలబడుతూ మహిళా సంఘాల రూపంలో ప్రభుత్వం ద్వారా కేటాయించబడినా పథకాలు రాయితీలు పొందుతూ తమ స్వంత కాళ్లపై నిలబడాలని అలాగే యువతలో వచ్చే మార్పులు గురించి ప్రస్తావిస్తూ యువతను డ్రగ్స్,మరియు రాష్ డ్రైవింగ్ లాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూడాలని తల్లిదండ్రులకు కార్యదర్శి సూచించారు. అనంతరం సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల మహిళలు పంచాయితీ కార్యదర్శి గడ్డం సౌజన్య,జీపివో విజయలక్ష్మి, సర్పంచ్ గోల్కొండ కళా,ఉప సర్పంచ్ దండవేణి రాజేందర్ ,వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, జెఎల్ఎం విష్ణు తోపాటు కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రమేష్, నైనేని రాజేందర్,గంధం రాజేందర్ ,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు ఇదిలా ఉంటే మహిళలు ఎన్నో రంగాల్లో ముందున్నారు కానీ పల్లెటూరి రాజకీయాల్లో మాత్రం ఇప్పటికీ భార్య స్థానంలో భర్త,తల్లి స్థానంలో కొడుకు పెత్తనం చెలాయిస్తూనే ఉన్నారు.మహిళలు తమ పాత్రను తాము సమర్థవంతంగా నిర్వహించినప్పుడే నిజమైన మహిళ సాధికారత లభించినట్టు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ జరిపించని గ్రామసభ కనీసం మహిళల రూపంలో జరిగిందని గ్రామ ప్రజలు కాస్త ఊరట చెందుతున్నారు

# గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాలు

జన్నారంజన్నారం.అమృత్ తెలంగాణ: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలో పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీ వాసాల నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి పరిసరాల్లో శానిటేషన్ పనులు చేయించడం జరిగింది. గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల మరియు అంగన్వాడీ పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో బస్టాండ్ ఏరియాలో బ్లీచింగ్ పౌడర్ చల్లి చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. సర్పంచి జక్కు సుష్మ భూమేష్ పంచాయతీ ఈవో రాహుల్ , పాల్గొన్నారు.తిమ్మాపూర్ లో అంగన్వాడి కేంద్ర పరిసరాలను పరిశుభ్రం చేయించి, ఆ గ్రామ సర్పంచి గుగులవత్ సంగీత, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మేక లావణ్య అంగన్వాడి టీచర్ జాడీ సంజీవరామ్ తో కలిసి పాల్గొన్నారు. జన్నారం సర్పంచి అజ్మీర కళావతి నందు నాయక్ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇలా అన్ని గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు అధికారులు పాల్గొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# రైతులు అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలనే సాగు చేయాలి

జన్నారం :అమృత్ తెలంగాణ: రైతులు అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలనే సాగు చేసుకొని అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ రైతులకు సూచించారు. శనివారం ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా రైతులకు మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న కొత్త పంట రకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని రైతులకు వివిధ పంట రకాల సాగు విధానాలపై వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాలైన JGL-27356, RNR-31479, KNM-7715 వంటి రకాలు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చీడపీడలను తట్టుకుని అధిక దిగుబడి ఇస్తాయని రైతులకు తెలిపారు.

# నాలుగువేల ఏళ్లు ' తెలుగు ' భాషా ప్రభంజనం...!




తెలుగు భాష ప్రాచీన ద్రావిడ కుటుంబానికి చెందినది, దాదాపు 4,000 నుంచి 4,500 సంవత్సరాల చరిత్ర కలిగినది. జర్మనీలోని మ్యాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ పరిశోధన ప్రకారం, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం వంటి దక్షిణ భారత భాషలు క్రీ.పూ. 2500 ప్రాంతంలో ఏర్పడ్డాయి. పరిశోధన ఆధారాలుఈ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్తలు 22 కోట్ల మంది మాట్లాడే ద్రావిడ భాషల పదాలు, అర్థాలు సేకరించి గణిత శాస్త్ర పద్ధతులతో విశ్లేషించారు. పురాతత్వ ఆధారాలు కూడా దీన్ని ధృవీకరిస్తున్నాయి, తెలుగు గోదావరి ప్రాంతంలో క్రీ.పూ. 3000–2000 మధ్య విడిపోయినట్లు తేలింది. తెలుగు చరిత్ర ఆధారాలుతెలుగులో తొలి శాసనం క్రీ.శ. 570 కళ్లమళ్ల శాసనం, కానీ రామగిరి ఖిల్లు నాణాలపై 2,000 సంవత్సరాల నాటి 'అన్న' పదం కనుగొనబడింది. నన్నయ (11వ శతాబ్దం) తెలుగుకు రూపం ఇచ్చాడు, కానీ దాని మూలాలు చాలా పురాతనం.

భాష చరిత్రను పలు దశలుగా విభజించవచ్చు, ప్రధానంగా ద్రావిడ మూలాల నుండి ప్రస్తుత ఆధునిక రూపం వరకు. మొదటి దశ (క్రీ.పూ. 3000–2000)ప్రాచీన ద్రావిడ భాషల నుండి తెలుగు విడిపోయి, గోదావరి ప్రాంతంలో ఏర్పడింది. ఇది 4,000–5,000 సంవత్సరాల చరిత్ర కలిగిన మొదటి దశ. రెండవ దశ (క్రీ.పూ. 700–100)సంస్కృతం, ప్రాకృత భాషల ప్రభావం పెరిగింది. అశ్మక రాజ్యం, శాతవాహనుల కాలంలో తెలుగు పదాలు గాథా సప్తశతిలో కనిపిస్తాయి. మూడవ దశ (క్రీ.శ. 500–1000)సంస్కృతీకరణ ఎక్కువైంది. కలమళ్ళ (క్రీ.శ. 575–600), ఎర్రగుడిపాడు శాసనాలు తొలి పూర్తి తెలుగు శాసనాలు. నాల్గవ దశ (క్రీ.శ. 1100–1550)సొంత లిపి పూర్తిగా ఏర్పడింది. విజయనగర సామ్రాజ్యం, కృష్ణదేవరాయల కాలంలో అష్టదిగ్గజాలు ప్రొస్పర్ అయ్యారు. ఐదవ దశ (క్రీ.శ. 1370–1800)ఉర్దూ ప్రభావం పెరిగింది. ముస్లిం రాజవంశాల పాలనలో భాషా మార్పులు సంభవించాయి. ఆరవ దశ (క్రీ.శ. 1800–ప్రస్తుతం)ఇంగ్లీష్ ప్రభావం బలపడింది. ఆధునిక తెలుగు ఈ దశలో రూపొందింది.

తెలుగు భాషలో తొలి పదాలు కనిపించే శాసనం క్రీ.శ. 200కి చెందినది, ఇది గుంటూరు జిల్లా అమరావతిలో బ్రహ్మీ లిపిలో దొరికింది. పూర్తిగా తెలుగులో రాసిన మొట్టమొదటి శాసనాలు క్రీ.శ. 575–600 మధ్య కడప జిల్లాలో ఎర్రగుడిపాడు (రేనాటి చోళులు) మరియు కలమళ్ళ (ధనంజయుడు) శాసనాలు. తెలుగు పదాలతో మొదటి శాసనాలుక్రీ.పూ. 200లో విశాఖపట్నం జిల్లా కొత్తూరు తంబయ్య దాన శాసనం, 'తెలుగు' పేరు స్పష్టంగా కనిపిస్తుంది. ఇవి ప్రాకృత–తెలుగు మిశ్రమంలో ఉన్నాయి. పూర్తి తెలుగు శాసనాలుకడప జిల్లా కమలాపురం తాలూకా కలమళ్ళ శాసనం (క్రీ.శ. 575–576) మరియు ఎర్రగుడిపాడు శాసనం మొదటి పూర్తి తెలుగు శాసనాలుగా గుర్తింపబడ్డాయి. ఈ శాసనాలు ప్రాచీన తెలుగు లిపి, వాక్య నిర్మాణాన్ని చూపిస్తాయి.

తెలుగు భాష మూలాలు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినవి, మరియు దాని మూలపురుషులుగా యానాదులు 'ఝుఝుజబశ్రీబ లేదా 'ఝుఅఝుసబశ్రీబ) పేర్కొనబడ్డారు. యానాదులు ఎవరు?యానాదులు కృష్ణా–గోదావరి నదుల మధ్య భూభాగంలో శాతవాహనుల రాజుల ఆగమనానికి ముందే నివసించిన ప్రజలు. వీరు తెలుంగు తెగకు చెందినవారిగా, పురాతత్వ ఆధారాల ప్రకారం తెలుగు భాష ప్రాచీనత 2400 సంవత్సరాల నాటిదని తెలుస్తుంది. చారిత్రక సందర్భంపరిశోధకులైన కత్తి పద్మారావు, వెన్నెలకంటి రాఘవయ్య వంటి వారు యానాదులను తెలుగు భాషా మూలాలుగా గుర్తించారు. వీరు రైతుల పొలాల్లో కూలి పని చేస్తూ, స్వచ్ఛ తెలుగు మాట్లాడే జాతిగా ఉన్నారు. **వ్యాసకర్త: ఎం. సంతోష్ (ఫ్రీలాన్స్ జర్నలిస్ట్)**

# మహిళా ఉద్యోగులందరూ క్రీడల్లో పాల్గొనాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



జెండా ఊపి ప్రారంభిస్తున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన క్రీడ పోటీలను, శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మహిళలందరూ ప్రతిరోజు క్రీడలను ఆడాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా ఉద్యోగులకు లెమన్ స్పూన్, క్యారం బోర్డ్, చెస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..




ఆలేరు :అమృత్ తెలంగాణ: ఆలేరు మండలంలోని ఎలగందుల రాజ్యలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరులో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలు, బాధ్యతలు విద్యార్థులకు అర్థం కావాలనే ఉద్దేశంతో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ద్వారా వారికి ప్రత్యేకమైన అనుభవం లభిస్తుందని, ఇది వారి జీవితంలో తీపి జ్ఞాపకంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. స్వపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేగా చరన్, కలెక్టర్గా ప్రశాంత్, డీఈఓగా ఈశ్వర్, హెచ్ఎంగా శ్వేత, సర్పంచిగా గ్రీష్మిత, ఎస్ఎంసీ చైర్మన్గా చందు విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేష్, ఖాజాఅలీ, జయశ్రీ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



ఆలేరు: అమృత్ తెలంగాణ: మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం నవతెలంగాణ దినపత్రికతో మాట్లా డారు. ఈ క్రమంలో ఆమె ప్రజలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని రంగాలలో మహిళలు పాలుపంచుకుంటున్నారని, భూమి మొదలుకొని అంతరిక్షం వరకు అన్ని రంగాలలో తమదైన శైలిలో భాగస్వాములు అవుతున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు 33% శాతం రిజర్వేషన్లు కల్పించారని, మహిళలు ఎదిగేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా, రాష్ట్ర, దేశ ప్రగతికి ఉంటుందని అన్నారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్




ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com